గైర్హాజరు కాకుండా ఉద్యోగాలు కాపాడు కోవాలి

-జీఎం సంజీవరెడ్డి

1, 3 గనుల గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న జీఎం

శ్రీరాంపూర్, జూన్ 22 : సింగరేణిలో గనుల్లో గతం లోని పరిస్థితులు లేవని, సేఫ్టీ పెరిగిందని, పని పద్ధతులు పెరిగాయాని యువ కార్మికులు విధులకు గైర్హాజరు కాకుండా విధులకు హాజరై ఉద్యోగాలు కాపాడు కోవాలని జీఎం సంజీవరెడ్డి కోరారు. శనివారం జీఎం ఆఫీస్‌లో ఎస్ఆర్పీ 1, 3గనుల గైర్హాజరు కార్మికులకు జీఎం సంజీవరెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్‌కే బాజీసైదాలు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ గనుల్లో హాజరు శాతం పెరిగితేనే ఉత్పత్తి పెరుగుతుందని చెప్పారు. గనుల్లో కార్మికుల తల్లిదండ్రులు చేసిన సమయంలోని పని పరిస్థితులు లేవన్నారు. ఏడాదికి కనీసం 100 మస్టర్లు చేయని వారికి కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.116 మంది గైర్హాజరు ఉద్యోగులు వారి కుటుంబ సబ్యులతో కౌన్సెలింగ్‌కు హాజరయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, డీజీ ఎం అరవిందరావు, చిరంజీవులు, డీవైసీఎంవో రమేష్‌బాబు, డీవైపీఎంలు రాజేష్, పీ రాజు, గౌస్‌పాషా,తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి ఎదగాలి

మందమర్రి, జూన్ 22 : సింగరేణిలో కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న కార్మికుల వారసులు కష్టపడి పని చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని సింగరేణి మందమర్రి ఏరియా జీఎం ఏ.మనోహర్ అన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్‌వాలిడేషన్ ద్వారా ఉద్యోగ విరమణ పొందిన వారి 24 మంది వారసులకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో ఇప్పటి వరకు కారుణ్య నియామకాల ద్వారా 1830 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. ఇతర పరిశ్రమలతో పోల్చితే సింగరేణిలో పని స్థలాలు, విధుల సమయాలు భిన్నంగా ఉంటాయన్నారు. తరచూ విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటుజీఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి సెక్రటరీ దాగం మల్లేశ్, సీఎంఓఏఐ అధ్యక్షుడు పైడీశ్వర్, డీవైపీఎంలు మైత్రేయబంధు, సత్యబోస్, ఓఎస్ రాజలింగు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

తిర్యాణి, జూన్ 22 : మండల కేంద్రంలోని శ్రీ వాసవి కణ్యక పరమేశ్వరి ఆలయ 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏపీ లోని తెనాలిలో రూ.5లక్షలతో ప్రత్యేకంగా తయారు చేసిన 6కేజీల వెండి చీరతో అమ్మవారిని అలంకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పల్లేర్ల విఘ్నేశ్, ఉపాధ్యాక్షుడు రాచర్ల భూమన్న, కార్యదర్శి గందె సత్యనారాయణ, క్యాషియర్ కాసం అశోక్ ఆలయ కమిటీ అధ్యక్షుడు యంసాని రాజేశం ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

చలో 'ఐటీడీఏ' విజయవంతం చేయాలి

తిర్యాణి, జూన్ 22 : పలు సమసల పరిష్కారం, సాదన కోసం ఈ నెల 24న చేపట్టబోయే చలో ఐటీడీఏ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వెడ్మ భగవంతరావు గిరిజనులకు శనివారం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతానికి జిల్లాలోని ఆదివాసీలంతా హాజరై చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు పెందోర్ ధర్ము, మదావి శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

రెబ్బెన, జూన్ 22 : మండలంలోని తుంగెడ గ్రామంలోని బోగడగూడెం గ్రామంలో శనివారం ఎంఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ.5లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని రెబ్బెన ఎంపీపీ జుమ్మిడి సౌందర్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జుమ్మిడి అనందరావు, ధర్మయ్య, హరీశ్, కిశోర్, వాసుదేవ్, జీవన్, మహేందర్ లతో పాటు పలువురు ఉన్నారు.

వన్యప్రాణుల సంరక్షణకు పెద్దపీట

టీజీఎఫ్‌డీసీ డివిజనల్ మేనేజర్ శ్రావణి

అటవీలోని మైదాన ప్రాంతంలో గడ్డి జాతి విత్తనాలు చల్లుతున్న అధికారులు, సిబ్బంది

కోటపల్లి, జూన్ 22 : అటవీ ప్రాంతంలో గడ్డి జాతులను పెంచడం ద్వారా తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టీజీఎఫ్‌డీసీ) వన్యప్రాణుల సంరక్షణకు పెద్దపీట వేస్తుందని టీజీఎఫ్‌డీసీ డివిజనల్ మేనేజర్ శ్రావణి అన్నారు. కోటపల్లి మండలంలోని బావనపల్లి గ్రామం సమీపంలోని నీలగిరి ప్లాంటేషన్ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని గడ్డి జాతి విత్తనాల గింజలను చల్లారు. కోటపల్లి మండలంలోని అటవీ ప్రాంతంలో జింకలు, దుప్పులు, కుందేళ్ళు, నెమళ్ళు తదితర జంతువులు ఉన్నాయని, ఈ జంతువులు గ్రామాల సమీపంలోని వచ్చి రైతులు సాగు చేస్తున్న పంటలను తినడం ద్వారా రైతులకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. దీంతో పాటు పంట పొలాలలో రసాయన ఎరువులు వినియోగిస్తుండటం వల్ల వన్యప్రాణులు చనిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. వన్యప్రాణులకు ఆహార కొరత రాకుండా ఉండేందుకు, జంతువులు గ్రామాల సమీపంలో రాకుండా ఉండేందుకు ఈ గడ్డి క్షేత్రాలు తోడ్పడుతియని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి, కాగజ్‌నగర్‌ల ప్లాంటేషన్‌ల మేనేజర్ గోగు సురేష్ కుమార్, ఈ లక్ష్మణ్, వి సునీత, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ దుర్గం రాకేష్, నరేష్, డిప్యూటీ రేంజ్ అధికారి రూన్సీ లక్ష్మీ, ఫీల్డ్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, రాజేష్, వాచర్‌లు శంకర్, లచ్చన్న, ఓదెలు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సాలేగూడ ఆదివాసీ గ్రామంలో పోలీసుల నైట్ హాల్ట్

కాసిపేట, జూన్ 22 : మండలంలోని ఆదివాసీ గిరిజన గ్రామమైన సాలేగూడ గ్రామంలో దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో దేవాపూర్ పోలీసులు మీ కోసంలో భాగంగా నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం రాత్రి ఆదివాసీలతో కలిసి ఒక రోజు రాత్రి సమయంలో వారితో మమేకమై బస చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మీ రక్షణ, భద్రత గురించి ఎల్లప్పు డూ అందుబాటులో, చట్టపరిధిలో మీ సమస్యలు పరిష్కరిస్తూ పోలీస్ మీ కోసం ఉంటుందనే నమ్మకం, భరోసా కల్పిస్తూ, అసాంఘిక శక్తులను కట్టడి చేయడం తోపాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసమే గ్రామాల్లో పోలీస్ నైట్ హాల్ట్ కార్య క్రమాన్ని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ రూపొందించడం జరిగిం దని దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆంజ నేయులు గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా మెలగాలన్నారు. ఘర్షణలకు పాల్పడకుండా స్నేహ భావంతో ఉండాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు. ఇక్కడ దేవాపూర్ పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వ్యవసాయ పనులు

కెరమెరి, జూన్ 22 : మండలంలో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎండకాలంలో దుక్కులు దున్ని సిద్ధం చేయగా ఇన్ని రోజులు వరుణుడు కరునించకపోవడంతో ఈ యేడాది ఆలస్యంగా పనులు ప్రారంభమయ్యాయి. పత్తి, కంది, మినుములు, పెసర వంటి పంట విత్తనాలు వేస్తూ రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా మారారు.

ఝరి గ్రామ శివారులో పత్తి విత్తనాలు వేస్తున్న మహిళలు

కిష్టయ్యకుంటపై కాంగ్రెస్ నేతల కన్ను

కాంగ్రెస్ నాయకులు చదును చేసిన చెరువు శిఖం

భీమారం, జూన్ 22 : కిష్టయ్యకుంటపై మరోసారి కాంగ్రెస్ నాయకులు కన్నేశారు. 2023 డిసెంబర్ 25న కొంత మంది కాంగ్రెస్ నాయకులు అక్రమంగా చొరబడి మూడు ట్రాక్టర్లతో దున్నుకోగా, ఆయకట్టు రైతులు అడ్డుకున్నారు. అనంతరం ఇరిగేషన్ డీఈ శారద, రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి చెరువులో పలువురికి పట్టాలు ఉన్నాయని, వాటిని రద్దు చేస్తామని స్థానిక రైతులకు తెలిపారు. తిరిగి శుక్రవారం రాత్రి మళ్లీ ట్రాక్టర్‌తో కాంగ్రెస్ నాయకులు దున్నగా స్థానిక రైతులు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. అప్పటికే రెండు ఎకరాలు దున్నినట్లు రైతులు తెలిపారు. సర్వే నంబర్ 305లో కిష్టయ్యకుంట పూర్తి విస్తీర్ణం 10.19 గుంటలుండగా, చెరువు శిఖం భూమిలో అక్రమంగా పట్టాలు చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ డీఈ శారదను వివరణ కోరగా వారికి చెరువులో పట్టాలున్నాయని, రెవెన్యూ అధికారులను పట్టాలు రద్దుచేయాలని ఇప్పటికే కోరామని తెలిపారు.కాగా, కిష్టయ్యకుంట ఆయకట్టు 30 ఎకరాలు కాగా, 2018లో కేసీఆర్ సర్కారు మిషన్ కాకతీయ పథకం కింద రూ. 21 లక్షలతో పునరుద్ధరణ పనులు చేపట్టింది. దీంతో రైతులు యేటా రెండు పంటలు తీస్తున్నారు.

తెలుగుతో పాటు ఇంగ్లిష్‌లో ప్రశ్నపత్రం ఇవ్వాలి

రెబ్బెన, జూన్ 22: సింగరేణిలో నిర్వహించే ఈపీ ఆపరేటర్స్ ప్రశ్నపత్రంను తెలుగుతో పాటు ఇంగ్లిష్‌లో కుడా ఇవ్వాలని హెచ్ఎంఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు పత్తెం రాజబాబు శనివారం ఒక ప్రకటనలో కోరారు. సింగరేణిలో ఇంగ్లీష్ మీడియం చదివిన వారు చాలా మంది ఉన్నారని వారికి తెలుగు పట్ల అవగాహన లేకపోవటం వల్ల పరీక్షలు సక్రమంగా రాయలేరని అన్నారు.

24న ధర్నా విజయవంతం చేయండి

తాండూర్, జూన్ 22 : తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 24న భద్రాచలం, ఏటూర్ నాగారం, మన్ననూరు, ఉట్నూర్, ఐటీడీఏ కార్యాలయాల ముందు తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాల ని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మండిగ రవీందర్ పిలుపునిచ్చారు. తమ హక్కుల సాదన కోసం, పిల్లల భవిష్యత్తు కోసం, ప్రాంత హక్కుల కోసం, ఉద్యోగం కోసం, భూమి కోసం, ప్రాంత సమస్యల కోసం నిర్వహించే ఈ పోరాటంలో ఆదివాసీ నిరుద్యోగులు, ఆదివాసీ విద్యార్థినీ విద్యార్థులు, ఆదివాసీ రైతులు, ఈ ధర్నాలకు తరలిరావాలి అన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో మెగా స్పెషల్ డిఎస్సీ ఏర్పాటు చేయాలి, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఐటీడీఏలో బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి, జీవో ఎంఎస్-3ను యథావిధంగా కొనసాగించాలి, ఉద్యోగస్తులకు పదోన్నతులు బదిలీలు కల్పించాలి, పోడు భూములు సాగు చేస్తున్న పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలనీ తదితర డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న దర్నాలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కఠినంగా శిక్షించాలి

తిర్యాణి, జూన్ 22 : నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలంలోని మొల చింతలపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ చెంచు తెగకు చెందిన మహిళపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ ఉద్యోగ సంక్షేమ , సాంస్కృతిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గేడం జనార్దన్, జిల్లా అధ్యక్షుడు కోట్నాక ప్రవీణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన కాట్రాజు ఈశ్వరమ్మ భర్త ఈదయ్య తన నాలుగు ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటేశ్ యాదవ్‌కు కౌలుకు ఇచ్చారు. కొంతకాలం నుంచి అదే భూమిలో రెండు వందల రూపాయలతో రోజువారిగా కూలీ పని చేస్తున్నారు. ఈ క్రమంలో మాకు ఈకూలీ గిట్టుబాటు కావడం లేదని, ఉపాధి హామీ పనికి వెళ్లినా రోజుకు ఐదు వందలు ఇస్తున్నారని కనీసం నాలుగు వందలైనా ఇవ్వాలని అడిగినందుకు కుటుంబంపై కక్షతో తన భర్తను మరో పనిమీద బయటికి పంపించి, ఆదివాసీ మహిళపై లైంగికంగా దాడికి పాల్పడ్డారని, ఇలాంటి వారిని చట్టబద్ధంగా కఠినంగా శిక్షించాలని, తక్షణమే బాధిత కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేసియా, రెండు పడకల ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రకటనలలో డిమాండ్ చేశారు. ఇక్కడ ఈ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మర్సుకోల తిరుపతి, ఉపాధ్యాక్షులు రాము, మడావి తిరుపతి, ప్రధాన కార్యదర్శి కొర్వేత మనోహర్, సంయుక్త కార్యదర్శి కుడిమెత బాధిరావు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:32 Yrs, 5'10", M.Tech(IIT), MS, Ph.D Sr. Sorftware USA, 180 K PA, 20 Cr Property గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★రెడ్డి:29 Yrs, 5'10", B.Tech (Bitspilani), Software, 22 L P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★కాపు:29 Yrs, 6 ft, B.Tech., MS, Product Manager USA 150 K PA, H1-B, గల Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9701960229

★మున్నూరు కాపు:29 Yrs, 5'9", MBBS, MD, (General Medicine) Doctor గల Well Settled వరునికి తగిన వధువు కావలెను. 7207930999

★పద్మశాలి: 30 Yrs, 5'7", B.Tech, Sr. Automation Engg 2 L PM గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★ముదిరాజ్: 30 Yrs, 5'11" B.Tech, Associate Manager 22 L PA గల వరునికి తగిన వధువు కావలెను. 9010051444

★గౌడ్స్: 29 Yrs, 5'9", B.Tech, Software, 8 L PA గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999

★మాల(హిందూ): 30 Yrs, 5'7", B.Tech., Software, 14 L PA గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★మాదిగ(హిందూ): 34 Yrs, 6 ft, B.Tech, Software 24 L PA, గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★Kshatriya (రెండవ పెళ్లి): 37 Yrs, 5'7", BPT & MPT, Physiotheraphy Doctor UK, 30 L PA గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777

వరుడు కావలెను

★రెడ్డి:28 Yrs, 5'4", BE, MBA (IIM), Manager, 32 LPA గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★రెడ్డి:30 Yrs, 5'7", B.Tech, MS, Data Engg USA, 200K. PA, (Green Card) 30 Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★కాపు:26 Yrs, 5'3", B.Tech(NIT), M.Tech(IIT), Software, 14 LPA, గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★మున్నూరు కాపు:28 Yrs, 5'4", MBBS, MD, Doctor, 2LPM గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★పద్మశాలి:30 Yrs, 5'4", B.Tech, Software, Hyd, 14 LPA, (Only Daughter) గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444

★గౌడ్స్: 26 Yrs, 5'6", B.Tech, MS, Software USA గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★ముదిరాజ్: 29 Yrs, 5'2", B.Tech (IIT) Central Govt. Job 14 L PA గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★మాల(హిందూ): 26 Yrs, 5'3", MBA, HR, 10L PA గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★మాదిగ(హిందూ): 27 Yrs, 5'4", M.Tech, Software, 10L P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★Munnuru Kapu (రెండవ పెళ్లి): 35 Yrs, 5'2", MBA SWE 10L PA గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

వరుడు కావలెను

★కుల పట్టింపు లేదు: 21 Y, 22 Y, 23 Y, 25 Y, 27 Y, 29 Y, 31 Y, 33 Y, 35 Y, 37 Y, 39 Y, 40 Y, 41 Y, 43 Y, 45 Y, 47 Y, 49 Y, 50 Y, 51 Y, 53 Y, 55 Y, 56 Y, 57 Y, 59 Y

"మా సేవ" (Since 1998) PH/WA: 9291503949.

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857